# 8

# పురుషులకు ఉపదేశించే అనుమతి స్త్రీలకుందా?

కొంత కాలం క్రిందట ఒక అంతరంగిక సమావేశంలో స్త్రీ పురుషునికి ఉపదేశించడం తప్పని ఒక వనిత ఒక యౌవ్వనములో ఉన్న సువార్తికునికి చెప్పింది. "స్త్రీ పురుషునికి ఉపదేశించడం తప్పని నీవు నాకు ఉపదేశించ ప్రయత్నిస్తున్నావా?" అని ఆమెను అడగడంతో సంభాషణ ముగిసిపోయింది.

## ప్రతి స్థలములలో పురుషులు

పురుషుల కొరకైన ఉపదేశ భాగాన్ని పౌలు 1 తిమోతి 2:8లో ఆరంభిస్తూ చెప్పింది ఏమంటే, "కావున ప్రతి స్థలమందును పురుషులు కోపమును లేనివారై, పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను." "ప్రతి స్థలము" అంటే పౌలు యొక్క అర్థమేమి?

"స్థలము" అని తర్జుమా చేయబడిన *topos* పదం *panti* ("ప్రతి") అనే పదంచే వెంబడింపబడినప్పుడు, వారు ఆరాధనకు కూడుకునే స్థలాలను సూచించడానికి ఆది క్రైస్తవులు వాడేవారు (1 కొరింథీయులకు 1:2; 2 కొరింథీయులకు 2:14; 1 థెస్సలొనీక యులకు 1:8; 1 తిమోతి 2:8). "ప్రతి స్థలము" అనే మాట లేఖనాల్లో ఎక్కడ ప్రత్యక్షమౌతుందో అక్కడ భూమిమీదనుండే ప్రతి స్థలమని అర్థం కానేరదు అని సందర్భం చూపుతుంది. బహుగా పరిశోధింపబడిన వ్యాసంలో, *panti topos* అనేది క్రైస్తవులు ఆరాధించడానికి కూడుకునే ప్రతి స్థలము అనే అర్థంతో Everett Ferguson చూపాడు. దీనితో క్రైస్తవుల సాధారణ కూడిక స్థలాలకు మాత్రమే 1 తిమోతి 2:8–12 వర్తించుతుందనే తీర్మానానికి యిది బలాన్ని చేకూర్చుతుంది.

సాధారణంగా స్థలాలకు *topos*ను Danker - Bauer వర్తింపజేయడంతో ఫెర్గూసన్ భేదించాడు. "ఇది సరిపోదు, ఎందుకంటె యూదుల మధ్య 'స్థలము' అంటే కొన్ని సందర్భాల్లో 'ఆరాధన స్థలము' అనే సాంకేతిక అన్వయం పొందేలా ఎక్కువ బలీయమైన ప్రతిపాదన చేయబడవచ్చునని" అతడన్నాడు.[1]

సంగ్రహంగా, Ferguson తరువాత యిలా అన్నాడు,

> 1 తిమోతి 2:8లోని *en panti topos* "క్రైస్తవ సంఘ కూడికలలో" పురుషులు (andras) ప్రార్థనలో నడిపించాలనే రెఫరెన్సుగా అర్థం చేసికోవాలనే బలీయమైన ఈ రచన చేస్తూ యూదుల సంబంధమైనదియు ఆది క్రైస్తవులకు సంబంధించినదియునైన

ప్రయోగం సర్వే చేయబడింది. దాని ఫలితము ఈ లేఖన భాగాన్ని అర్థంలో 1 కొరింథీయులకు 14:33–35తో బహు సన్నిహితమైన సమాంతరంగా చేస్తుంది.[2]

మరొక వ్యాసంలో, Ferguson మరియు అతని భార్యయు యిలా వ్రాశారు, "పైగా, *topos*, దానికున్న అనేక అర్థాల్లో, దేవాలయానికి లేక సమాజ మందిరానికి యూదుల మధ్య సాంకేతికమైన ప్రయోగముండేది, మరియు ఆ ప్రయోగం సంఘ కూడిక స్థలాలకు రెఫరెన్సుగా క్రైస్తవుల మధ్య ఉపయోగింపబడుతూ వచ్చింది."[3]

ఈ లేఖన భాగం (1 తిమోతి 2:8)లో *andras* "పురుషులు" అని తర్జుమా చేయబడింది ప్రత్యేకమైన పదం ఇది "పురుషులు" లేక "భర్తలు" అని తర్జుమా చేయబడగలిగినా, "స్త్రీలకు" లేదా "స్త్రీకి" (1 తిమోతి 2:11) భిన్నంగా పురుషులు అని అర్థం (1 తిమోతి 2:9). క్రైస్తవ కూడికలలో ప్రార్థనయందు నడిపించే బాధ్యత స్త్రీలకు కాక అది పురుషులకే అప్పగించబడింది – అది కూడా పరిశుద్ధమైన జీవితాలు జీవించే పురుషులకు మాత్రమే. ఈ నిర్బంధం "పవిత్రమైన చేతులెత్తి" అనే పద ప్రయోగంలో సూచించబడింది (1 తిమోతి 2:8).

## ఆలాగుననే స్త్రీలు

ఆదేశాలు పొందింది పురుషులు మాత్రమే కాదుగాని, "ఆలాగుననే" స్త్రీలు కూడా ఆదేశాలు పొందారు. వాడుకైన సంఘ కూడికకు సంబంధించిన నేపథ్యంలో (సెట్టింగులో) పౌలు పురుషులకు సమాచారం తెలుపుతూ, "ఆలాగుననే" (గ్రీకు.: *hosautos*) స్త్రీలకును ఆదేశాలిస్తున్నాడు (1 తిమోతి 2:9).

*Gunaikos* అనేది "స్త్రీలు" లేదా "భార్యలు" అని తర్జుమా చేయబడవచ్చు. ఏ విధమైన షష్ఠీవిభక్తి సర్వనామంగాని లేక ఆర్టికల్ గాని "స్త్రీ" ముందులేని వాస్తవం (1 తిమోతి 2:9, 10, 11, 12) వాడుకగా స్థానిక సంఘపు స్త్రీలను పౌలు సూచించు చుండవచ్చు, భార్యలనుగాని యింకా ఏ విధమైన ప్రత్యేకమైన స్త్రీలను గాని కాదు. అలంకృతము కాని సామాన్యమైన వస్త్రధారణ మరియు మిగుల వెలగల ఆభరణములను ధరించుకొనక దైవభక్తి *theosebeia*[4] గలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్టు ఉండాలని అతడు తెలిపాడు. పురుషుల చేతులు "పవిత్రముగా" (పరిశుద్ధముగా) ఉండాలంటే వాటిని పరిశుద్ధమైన ఉద్దేశాలకొరకు వాడబడేవైయుండాలి, ఆలాగుననే, దేవునియందలి గౌరవంచేత వాటిని పరిశుద్ధమైన ఉద్దేశాలకొరకు వాడబడేవైయుండాలి; ఆలాగుననే, దేవునియందలి గౌరవంచేత తమ దుస్తులు, కార్యములు స్త్రీలు కనుపరచాలి.

## నేర్చుకొనుట మరియు ఉపదేశించుట

పౌలు యిలా రాశాడు, "స్త్రీ మౌనముగా ఉండి, సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగా ఉండవలసినదే గాని, ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను" (1 తిమోతి 2:11, 12). అనేక తర్జుమాలకంటే ఈ

వచనాలను NASB ఎక్కువ నమ్మకంగా తర్జుమా చేసియుండవచ్చు. ఈ లేఖన భాగంలోని *hesuchia* అనే పదాన్ని అనేక తర్జుమాలు "silence" అని తర్జుమా చేశాయి. ఇది "silence" అనే పదం కాదు. దానికి (గ్రీకులో *signatosan*) 1 కొరింథీయులకు 14:34లో "ఏ శబ్దమూ చేయవద్దు" అని అర్థం. *Hesuchia* (అపొస్తలుల కార్యములు 22:2; 2 థెస్సలొనీకయులకు 3:12) విశ్రాంతిగల లేక "విశ్రాంతినిచ్చు" తొందరలేని "ఏమి మాట్లాడని" అనేది *hesuchia* దానికి సంబంధం గలదైయుంది (1 తిమోతి 2:2; 1 పేతురు 3:4). "మిక్కిలి ధ్వని చేసెదు" "బిగ్గరగా" అనేవాటికి యిది వ్యతిరేకమయ్యిందని (అపొస్తలుల కార్యములు 22:2; 2 థెస్సలొనీకయులకు 3:12) *hesuchazo* అనే క్రియావాచకమునుండి విదితమైయుంది ("నిశ్శబ్దము," లూకా 14:4; "విశ్రమించెను," లూకా 23:56; "మరేమియు అడ్డము చెప్పక," అపొస్తలుల కార్యములు 11:18; "ఊరకుంటిమి," అపొస్తలుల కార్యములు 21:14; "పరులజోలికి పోక," 1 థెస్సలొనీకయులకు 4:11). నేర్చుకునే పరిస్థితిలో స్త్రీ యొక్క వైఖరి అణకువగాను, నెమ్మదిగాను, గౌరవపదంగాను ఉండాలేతప్ప – కలహించునట్టుగా గాని, అహంకారంగా నడుచుకున్నట్టుగా గాని ఉండకూడదు. *Hesuchia* క్రైస్తవుల సాధారణ కూడికను డామినేట్ చేయ ప్రయత్నించని నెమ్మదికరమైన సాత్విక స్వభావాన్ని వర్ణిస్తుంది. ఆజ్ఞాపించే అహమును స్థాపించుకొనడానికి బదులు అణకువయు మర్యాదయు గలది పురుష నాయకత్వానికి గౌరవం చూపేది ఈలాటి స్వభావమైయుంటుంది.

స్త్రీలు పురుషునికి "ఉపదేశింపకూడదు." ఉపదేశానికి సంబంధించిన ఈ నిషేధము బహిరంగము కాని నేపథ్యాన్ని చేర్చదు, కాని బహిరంగ కూడికలో పురుషులకు ఉపదేశించేదానికి వర్తిస్తుంది. నమ్మకమైన మనుష్యులకు ("పురుషులకు") (anthropoisకు అర్థం "జనులు" అంటే *andras* "పురుషులు" కాదు) వారు యితరులకు ఉపదేశింప సామర్థ్యం గలవారు (2 తిమోతి 2:2). "మనుష్యులు" అని తర్జుమా చేయబడిన ఈ పదానికి "మానవ జాతి" యిందులో సాధారణంగా స్త్రీలు సహితం చేర్చబడ్డారు; అంటే యితరులకు ఉపదేశించడానికి స్త్రీలు కూడ తర్ఫీదు చేయబడాలి. వృద్ధ స్త్రీలు యౌవన స్త్రీలకు ఉపదేశం చేయాలి (తీతు 2:3–5). ప్రిస్కిల్లయు ఆమె భర్తయైన అకులయు అపొల్లోను చేర్చుకొని అతనికి ఉపదేశించారు (అపొస్తలుల కార్యములు 18:26). తిమోతికి అతని తల్లియు అవ్వయు పరిశుద్ధ లేఖనాలు ఉపదేశించారు (2 తిమోతి 1:5; 3:15). స్థానిక సంఘ బహిరంగ కూడికలకు వెలుపల – స్త్రీలు యితరులకు – పురుషులతో చేర్చి – ఉపదేశించే సెలవు పొందారు. ఈ ఉపదేశము సరియైన (సెట్టింగ్) నేపథ్యంలో, అధికార స్థానాన్ని తీసికోకుండ, నెమ్మదిగా లోబడియుండే స్వభావంతో జరగాలి.

## అధికారము చేయకూడదు

స్త్రీలు పురుషుని మీద "అధికారము చేయటకైనను" *authentein* సెలవులేకున్నారు (1 తిమోతి 2:12). KJVలో "usurp authority" అనే తర్జుమా తప్పు త్రోవ పట్టించేలా ఉంది. KJVని ఆధారం చేసికొని, పురుషులచేత ఆ అధికారం యివ్వబడితే స్త్రీ పురుషుల మీద అధికారం చేయవచ్చునని కొందరన్నారు. ఆలాటి సందర్భాలలో పురుషుని మీద

ఆమె అధికారాన్ని బలాత్కారంగా తీసికోలేదు ఎందుకంటే అధికారం ఆమెకు యివ్వబడింది గనుక అని వారన్నారు. ఏదియెలాగున్నా, "usurp" అనే మాట గ్రీకులో లేదు. *Authentein* అనే మాటకు "అధికారము కలిగియుండుట" లేక "అధికారము చేయుట" అని అర్థం యిస్తుంది. స్థానిక సంఘ స్త్రీలు సంఘ పురుషుల మీద అధికారం చేయకూడదు అణకువగా ఉండాలి. పురుషులు స్త్రీలకు అధికార స్థానం యిచ్చే హక్కులేనివారైయుంటారు. ఆలాటి అధికారం దేవుడు పురుషులకు యివ్వలేదు.

ఈ విషయంలో పౌలు తన ఆదేశాన్ని నాగరికత మీద ఆధారం చేసికోలేదు. కాని సృష్టి క్రమాన్ని, ఏదెను తోటలోని అతిక్రమాన్ని ఆధారం చేసికొన్నాడు: "మొదట ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరి కారా? మరియు ఆదాము మోసపరచబడలేదు గాని, స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను" (1 తిమోతి 2:13–15). హవ్వ అపరాధములో పడెను అని అన్నాడు. ఈ ప్రతిపాదన అతడు ఈ విధంగా ప్రయోగించినది "ఆమెమీద" నింద పెట్టడానికి కాదు గాని ఆమె అపరాధము యొక్క శిక్షను వివరించడానికై ఉంటుంది. ("అతడు నిన్ను ఏలును"; ఆదికాండము 3:16) అది స్త్రీలకు యింకను వర్తిస్తుంది. ముగింపు ప్రతిపాదనకు ఈ కామెంటు రంగాన్ని సిద్ధపరచుతుంది. "శిశు ప్రసూతి ద్వారా ఆమె రక్షింపబడును" *teknogonais* అంటే (అక్షరార్థంగా, "శిశు ప్రసూతి").

## శిశు ప్రసూతి ద్వారా రక్షింపబడును

*Sothesetai* "preserved" అని NASB సరిగా తర్జుమా చేసియుండవచ్చు – "రక్షింపబడుట" అనేదానికి బదులు (1 తిమోతి 2:15). ఈ అర్థం అంగీకరింపబడవచ్చు, సందర్భానికి సరిగా తగిపోయి ఉంటుంది కూడా. పిల్లలను కనడం ద్వారా మానవ జాతిలో భాగంగా స్త్రీ యొక్క ఉనికి కొనసాగింపబడుతుంది. దీనితోపాటు, స్వస్థ బుద్ధి కలిగి, విశ్వాస ప్రేమ పరిశుద్ధతలయందు నిలకడగా ఉన్నట్టయితే, వారి నిత్యత్వపు ఉనికి అభయమియ్యబడింది (1 తిమోతి 2:15బి). ఈ విధంగా, అపరాధమువలన పోగొట్టుకున్న నిత్య జీవాన్ని తమకొరకు తాము తిరిగి పొందుతారు.

స్త్రీ ద్వారా వచ్చిన శిశువు స్త్రీలకు రక్షణ ప్రసాదించాడనే మరొక వీలైన వివరణ ఉంది. ఆ శిశువైన క్రీస్తు పురుషుల ద్వారా రాలేదు. రక్షణ స్త్రీ ద్వారానే వచ్చింది. ఎందుకంటే పురుషుడు కాదు క్రీస్తును కన్నది, ఆయన రక్షణను సాధ్యం చేశారు. "పిల్లలను కనుట" ద్వారా అని పౌలు బహువచనాన్ని వినియోగించలేదు కాని "శిశు ప్రసూతి" అనే ఏకవచనాన్ని ఉపయోగించాడు. ఇందునుబట్టి ఈ లేఖనాన్ని యిలా చదువవచ్చు, "... ఆమె రక్షింపబడును"; అంటే స్త్రీ జాతిగా, పురుషుడు కాదు, "శిశువును" కనుట ద్వారా రక్షింపబడును. ఏదియెలాగున్నా, "వారు" (గ్రీకులో బహు వచనం) – సాధారణంగా స్త్రీలు – ఆ రక్షణను షరత్తుల మీదనే పొందుతారు – వారు నమ్మకమైన క్రైస్తవ జీవితంలో కొనసాగించుటవలన.

## ముగింపు

సంఘంలో స్త్రీలకు పురుషుల మీద అధికారం లేదు. నేర్చుకునే పరిస్థితిలో, వారు సగౌరవంగా మసలుకోవలసిందేగాని అహమును స్థాపించకూడదు. సంఘ కూడికకు వెలుపట, వారు గౌరవంగా మసలుకోవలసిందే గాని అహమును స్థాపించకూడదు. సంఘ కూడికకు వెలుపట వారు పురుషులకు ఉపదేశించవచ్చు, కామెంట్స్ చేయవచ్చు, ప్రశ్నలు అడుగవచ్చు. కాని పురుషులు ఉంటే మాత్రం ఉపదేశపు పరిస్థితిని వారు స్వాధీనం చేసుకోకూడదు.

బహిరంగ కూడికలపై ఆమెకు నిర్బంధాలు పెట్టబడినందున దేవుని సేవించడంలో స్త్రీ తన వంతులో తప్పిపోకూడదు. అనుదిన సహవాసాలలో, ఆమె అనేకమందికి ఉపదేశింపవచ్చు. ఆమెకున్న ఉపదేశపు సవాలులలో తన పిల్లలను ప్రభువు యొక్క శిక్షలో తర్ఫీదు యివ్వడం ఒకటి. తమ తల్లుల యొద్ద నేర్చుకున్న పాఠాలను బట్టి చరిత్రలో అనేకమంది గొప్పవారు అంత గొప్ప స్థాయికి రాగలిగారు. స్టడీ, ప్రార్థన, దేవుడు ప్రసాదించిన జ్ఞానము ద్వారా, అనేక మంది స్త్రీ పురుషుల జీవితాల్లో క్రైస్తవ స్త్రీలు వ్యత్యాసాన్ని కలిగించినవారయ్యారు.

---

సూచనలు

[1]Everett Ferguson, "*Topos* in 1 Timothy 2:8," *Restoration Quarterly* (1 April 1991): 65. [2]Ibid., 73. [3]Everett and Nancy Ferguson, "NT Teaching on the Role of Women in the Assembly," *Gospel Advocate* (October 1990): 30. [4]*Theosebeia* అక్షరార్థంగా, "దేవునియెడల భయభక్తి." క్రొత్త నిబంధనలో ఈ పదం యిక్కడే వస్తుంది. NIVలో అది "worship of God" అని తర్జుమా చేయబడింది.

# స్త్రీలు, ఉపదేశము

సువార్తను వ్యాపింపజేయుడని యువకులైన సువార్తికులకు పౌలు బోధించాడు. అంతేగాక, సంఘంలోని సభ్యులకు తర్ఫీదు యివ్వమని అతడు వారికి సలహా యిచ్చాడు. వృద్ధులకు, వృద్ధ స్త్రీలకు, యౌవన పురుషులకు, యౌవన స్త్రీలకు తీతు ఏమి ఉపదేశించాలో తీతు 2లో అతడు ప్రత్యేకించి చెప్పాడు.[1] వారు తిరిగి ఉపదేశకులైయుండునట్లు, తీతు ఈ గుంపులన్నిటికి ఉపదేశింపవలసియుంటుంది. వృద్ధ స్త్రీలు యౌవన స్త్రీలకు ఉపదేశించాలి, "... ప్రవర్తనయందు భయభక్తులు గలవారై యుండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు, యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును స్వస్థ బుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పని చేసికొనువారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశము చేయువారునై యుండవలెనని బోధించుము" (2:3–5).

యౌవన స్త్రీలకు ప్రభావవంతంగా ఉపదేశించడానికి ఎక్కువ అనుభవము గల వృద్ధ స్త్రీలకంటె యింకా ఎవరు ఎక్కువ చేయగలరు? రెగ్యులర్ తరగతులు ఉపదేశించ డానికిని, ఆలాటి సేవ అవసరమైనప్పుడు, ఒంటరిగా వారికి సలహాలు యివ్వడానికిని స్థానిక సంఘంలో వృద్ధ స్త్రీలను కొందరిని చేర్చుకొనుమని సువార్తికులు సలహా చెప్పబడ్డారు.

స్త్రీలు ప్రసంగింప కూడదని – అంటే, అధికార పూర్వకంగా పురుషులు కూడిన సంఘ కూడికలో ప్రసంగించ కూడదని ఒక వచనం మాత్రమే మనకు తెలుపుతుంది. 1 తిమోతి 2:11, 12లో మనం యిలా చదువుతాం, "స్త్రీలు మౌనముగా ఉండి, పూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగా ఉండవలసినదే గాని, ఉపదేశించుటకైనను, పురుషునిమీద అధికారము చేయటకైనను ఆమెకు సెలవియ్యను" స్త్రీ *hupotage* "అధికారం క్రింద" లేక "ఆజ్ఞ క్రింద" ఉండవలెనని చెప్పబడింది – "సంపూర్ణ విధేయతతో" ఆమె నేర్చుకోవాలి. ఆమె ఉపదేశాన్ని పొందేటప్పుడు, ప్రసంగీకుడు "పైన అధికారాన్ని" లేక "పూర్ణ అధికారాన్ని" ఉపయోగిస్తాడు (గ్రీకు: *epitage*) – తన ప్రసంగ వేదిక పనిలో కేవలం పూర్తిగా వ్యతిరేకమైన భావం.

అనేకమంది క్రైస్తవ స్త్రీలు స్త్రీలకును, పిల్లలకును మహత్తరమైన ఉపదేశకులైయున్నారు. అయితే వారి సరియైన పరిథి ప్రసంగ వేదిక కాదు. దేవుడు ఈ విషయంపై మాట్లాడాడు.

ఎడ్ శాండర్స్

సూచన

[1] 1 తిమోతి 5లో విధవరాండ్రు సంఘపు పెద్దలు, అటు తరువాత స్త్రీలు డీల్ చేయబడ్డారు. తీతు 2లో, వయస్సు, లింగ గుంపులకు బానిసలు మాత్రమే చేర్చబడ్డారు.